## త్రిభుజ ధర్మాలు

1. త్రిభుజములోని మూడు కోణాలు మొత్తం $180^0$.
2. త్రిభుజములోని ఏవైనా రెండు భుజాల పొడవుల మొత్తం, మూడవ భుజం పొడవు కంటే ఎక్కువ.
3. త్రిభుజములోని ఏవైనా రెండు భుజాల పొడవుల భేదము, మూడవ భుజము పొడవు కంటే తక్కువ.
4. త్రిభుజములో ఏవైనా ఒక భుజాన్ని పొడిగించగా ఏర్పడిన బాహ్యకోణము దాని అంతరాభిముఖ కోణాల మొత్తానికి సమానము.
5. త్రిభుజ బాహ్యకోణము దాని అంతరాభిముఖ కోణాలలో ప్రతిదాని కంటే పెద్దది.
6. త్రిభుజములో మిక్కిలి పెద్ద భుజానికి ఎదురుగా ఉన్న కోణము మిక్కిలి పెద్దది.
7. త్రిభుజములో మిక్కిలి చిన్న భుజానికి ఎదురుగా ఉన్న కోణము మిక్కిలి చిన్నది.
8. ఒక త్రిభుజములో రెండు కోణాలు సమానమైన, సమాన కోణాలకు ఎదురుగా ఉన్న భుజాలు సమానము.
9. ఒక సమద్విబాహు త్రిభుజములో సమాన భుజాలకు ఎదురుగా ఉన్న కోణాలు సమానము.
10. త్రిభుజ భుజాల పొడవుల మొత్తంను, త్రిభుజం చుట్టుకొలత అంటారు.
11. త్రిభుజ చుట్టుకొలత దాని మధ్యగతముల మొత్తం కంటే ఎక్కువ.
12. త్రిభుజ ఉన్నత్తుల మొత్తం దాని చుట్టుకొలత కంటే తక్కువ.